విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 05, జనవరి 2024 4 పేజీలు

భూమికి పరిహారం కోసం టవరెక్కిన రైతు

విశాలాంధ్ర-ముత్తుకూరు : తమ అనుభవంలో ఉన్న భూమిలో సెంబ్కాఫ్ థర్మల్ విద్యుత్తు ప్రాజెక్టుకు చెందిన టవర్‌ను ఏపీ ట్రాన్స్కో తమకు పరిహారం ఇవ్వకుండానే నిర్మాణం చేపట్టిందంటూ ఆ భూమి హక్కుదారుడైన పెడకాల రమణయ్య ఆ టవర్ ఎక్కి ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడ్డ సంఘటన గురువారం పైనాపురంలో చోటుచేసుకుంది. మండలంలోని పైనాపురం పంచాయతీ వాగర్త దళిత వాడికి చెందిన పెడకాల రమణయ్య తమ పూర్వీకుల నుండి సంక్రమించిన భూమిని పై ఆధారపడి జీవించేవాడు అని స్థానికులు తెలిపారు. అయితే ఆ భూమిలో ఇప్పటికే సెంబు కార్ప్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన భూమిలో కలుపుకొని ప్రహరీ కూడా నిర్మించి ఉంది. ధర్మ విద్యుత్ ప్రాజెక్టు అవసరం నిమిత్తం ట్రాన్స్కో ఆ భూమిలో టవర్ నిర్మాణాన్ని చేపట్టింది. తనకు చెందిన భూమిలో పరిహారం ఇవ్వకుండానే పనులు చేయడం గతంలో అడ్డుకోవడం జరిగిందని రమణయ్య బంధువులు తెలిపారు. అయితే పరిహారం ఇస్తామని ప్రస్తుతం పనులు జరగాలని చెప్పి మఖ్యపెట్టి టౌన్ నిర్మాణ పనులు వేగవంతం చేయడంతో పరిహారం అందకపోవడంతో తప్పనిసరి పరిస్థితిలో టవర్ ఎక్కి ప్రాణాలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నాడని బంధువులు ఆవేదన

2లో

ఆటబొమ్మలం కాదు..ఆదిపరాశక్తులం

బెదిరింపులకు బయపడం.. ప్రభుత్వం మెడలు వంచి డిమాండ్లను సాధిస్తాం
ముమ్మరమవుతున్న అంగన్‌వాడీ కార్యకర్తల ఆందోళన

విశాలాంధ్ర - ఉలవపాడు : గత నెల 12వ తారీకు నుండి సుమారు 22 రోజుల నుండి సమ్మె చేస్తూ వివిధ రకాలుగా ప్రభుత్వాన్ని అర్జిస్తుంటే తమ బాధను విన్నపించుకుంటే జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో మాకు ఇచ్చిన హామీని అడుగుతుంటే మా మెడలపై కత్తుల పెట్టి మా సమ్మెను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్న నేపథ్యంలో ఇలాంటి ఉడత బెదిరింపులకు బెదిరేది లేదని గతంలో తమ పోరాటపటిమను నెమర వేసుకుంటూ ప్రతి అంగనవాడి కార్యకర్త ముందుకు వెళుతున్న తరుణంలో అధికారులు చేపడుతున్న పలు రకాలైన కార్యక్రమాలతో బెదిరింపులతో లొంగేది లేదని తాము ఇచ్చిన హామీని ప్రభుత్వం మెడలు వంచైనా సాధించి తీరుతామని పెద్ద ఎత్తున చేరుకున్న అంగన్వాడీ కార్యకర్తలు ముక్తకంఠంతో నినదించారు ఇప్పటివరకు శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న మాపై రకరకాలుగా కుయుక్తులు పన్నుతూ ఎలాగైనా సమయం నిర్వీర్యం చేయాలని అటువంటి ఆలోచన పక్కన పెట్టి ఎలాంటి పట్టింపులకు పోకుండా సామరస్యంగా ఆలోచించి సత్వరం పరిష్కరించాలని వారు కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

2

బైజుస్‌తో ప్రభుత్వం ఒప్పందం రద్దు చేసుకోవాలని..

ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆందోళన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఆర్థిక నేరాలకు పాల్పాడే సంస్థతో ప్రభుత్వం విద్యా వ్యాపారం సిగ్గు చేటు.. ప్రశ్నించిన విద్యార్థి, యువజన నాయకులపై కేసులు అక్రమం, వెంటనే ఎత్తివేయాలి. అక్రమ అడ్మిషన్స్, డొనేషన్‌లు, ఫీజుల పేరుతో కొట్లాది రూపాయల అక్రమంగా విద్యా వ్యాపారం చేస్తున్న శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థ ల తీరు మార్చుకోకుంటే సంస్థల ఎదుటే ఆందోళనలు చేపట్టడం జరుగుతుందని ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆర్థిక మోసాలకు పాల్పడుతున్న బైజుస్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం సిగ్గుచేటని, ఒప్పందం రద్దు చేసుకోకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామనీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ ఏవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ మున్నలు హెచ్చరించారు. గురువారం నెల్లూరు నగరంలోని అన్నమయ్య సర్కిల్ వద్దగల బైజుస్ కోచింగ్ సెంటర్ ఎదుట ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యా పేరుతో అనేక అక్రమాలకు పాల్పాడుతూ, 9,200 కోట్ల రూ. మనిలాండరింగ్ కేసులలను ఎన్ఫోరసెమెంట్ డైరెక్టరేట్ (ఈడీ)నమోదు చేసిందని, ఈ సంస్థ దివాలా తీసువున్నాడని అటువంటి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం 9 వేల రూ. విలువ చేసే ట్యాబులను 13 వేల రూపాయలకు కొనేట్లు ఒప్పందం చెసుకొందని 3500 కోట్ల రూపాయల ప్రజధనాన్ని బైజుస్ కు దోచిపెడుతుందన్నారు. కోచింగ్ ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి 60 వేల రూ. చొప్పున ఫీజులు,15 వేలు అడ్మిషన్ ఫీజుల ఇలా అక్రమంగా ప్రభుత్వ మద్దతుతో దోచుకుంటుందని అటువంటి సంస్థతో ఒప్పందం రద్దు చేసుకోవాలని లేకుంటే ఉద్యమం తప్పదన్నారు. శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ విద్య సంస్థలు విద్యా పేరుతో ఆర్థిక అరాచకాలకు పాల్పడుతున్నదని, విద్యార్థుల తల్లిదండ్రులను ప్రలోభాలకు గురి చేసి వేల కొట్లా రూ. ప్రతి సం. అక్రమ వ్యాపారం చేస్తున్నదని, అసలు ఇన్ కం టాక్స్ లకు కూడా దొరక కుండా కొట్లాదీ రూ. అక్రమాలకు పాల్పడుతుందన్నారు. పుస్తకాలు, అడ్మిషన్స్ ఫీజులు, స్కూల్ ఫీజులని, రకరకాల పేర్ల తో శ్రీ చైతన్య, నారాయణ వేల కోట్ల రూ. దోచుకుంటుంది అని, ప్రభుత్వం వీటిపైన, వీటి ఆడిటింగ్ పైన దృష్టి పెట్టాలని, పేద, మధ్య తరగతి వారిని నాణ్యమైన విద్య అని మోసపు మాటలు చెప్పి ఆకార్షిస్తున్నారని, శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థల తీరు మార్చుకోకుంటే ప్రత్యక్షంగా సంస్థల దగ్గరే ఆందోళనలు నిర్వహిస్తామని, విద్యా అనేది అందరి హక్కు అని ఇలా విద్యా వ్యాపారం చేస్తే ఒప్పుకొనేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ కిషోర్, నగర అధ్యక్షుడు శివం, నేతలు నియాజ్, జీవన్, సాయి, చరణ్, గౌతమ్, అబ్దుల్, వెంకటేష్ ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తాం : మాజీ మంత్రి పొంగూరు నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నేనువీరుడుని సూరుడిని అని చెప్పినా ప్రజలు వినే పరిస్థితిలో లేరని వారేమి అమాయకులు కాదని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరం 51 డివిజన్ కపాడిపాళెం, 54వ డివిజన్ వెంకటేశ్వర పురంలలో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. డివిజన్లలోని ఇంటింటికెళ్లిటీటీపీచేసినఅభివృద్ధిని వైసీపీ చేస్తోన్న అరాచకాలను ప్రజలకి క్షుణ్ణంగా తెలియజేశారు. అనం తరం పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశంపార్టీకి ప్రజల నుంచి అనూహ్యస్పందన వస్తుందన్నారు.ఏఇంటికెళ్లినాటీడీపీకే ఓటు వేస్తామని చెబుతుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ఎందు కంటే ప్రజలకి అన్నీ తెలుసుననిగత టీడీపీ ప్రభుత్వం ఏం చేసిందోఇప్పుడు ఈ అరాచక ప్రభుత్వం ఏం చేస్తోందోఅన్నీ బేరీజు వేసుకుంటున్నారన్నారు. ప్రజలేమి అమాయకులేమి కాదని వైసీపీ నాయకులకు చురకలంటించారు. అలాగే ప్రజలు మంచి, చెడులను కూడా చర్చించు కుంటున్నారని తెలిపారు. ప్రజలు గెలిపించింది వైసీపీ వాళ్లని అనిప్రజలకి పనులు, సేవలు చేయాల్సింది వాళ్లేనని..మేము కాదని సెటైర్లు వేశారు. నేను మంత్రిగా ఉన్న ఐదేళ్లలో ప్రజలకి ఎన్నో సేవలు చేశానని నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశాననిగుర్తుచేశారు. అయితే నారాయణ ఎప్పుడూ కపడడుఎక్కడా తిరగలేదు కనిపించలేదనడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉండే వాళ్లుఅధికార పక్షంలో ఉండేవారిని ప్రశ్నించడమేనన్నారు. గత నాలుగున్నారేళ్ల శ్రీనివాసులురెడ్డి అధికార పక్షాన్ని ప్రశ్నిస్తూనే ఉన్నాడఆయన మీద వైసీపీ నాయకులు 64 కేసులు పెట్టారని గుర్తు చేశారు. 175 నియోజకవర్గాల్లో పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనేక కార్యక్రమాలు చేశానని చెప్పారు. ఇప్పుడు నెల్లూరు సిటీకి ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగిం చారని...అందుకనే సిటీలో తిరుగుతూ...నా బాధ్యతను నెరవేరుస్తున్నానని తెలిపారు. అయితే 2014లో నేను ఎవరిని ఓట్లు అడగలేదన్నారు. నేను శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంలకు ఇన్‌చార్జిగా పని చేశానని. 34 నియోజకవర్గాల్లో 25 నియోజక వర్గాల్లో తెలుగుదేశం పార్టీ గెలిచిందన్నారు. అప్పట్లో హుద్ హుద్ తుఫాన్ సమయంలో 17 రోజులు

2లో

ఇచ్చినమాట నిలబెట్టుకున్న సీఎం జగన్ :కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పింఛన్ల పెంపు చారిత్రాత్మకమని, దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్దఎత్తున పింఛన్లను వాలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకు చేరుస్తూ, ఇచ్చిన మాట ప్రకారం రూ. 3 వేలు పింఛన్ అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం తోటపల్లి గూడూరు ఎంపీడీవో కార్యాలయంలో తోటపల్లి గూడూరు మండలానికి సంబంధించి నిర్వహించిన వైయస్సార్ పెన్షన్ కానుక రూ. 3 వేలు పెంపు, నూతన పింఛన్ల మంజూరు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి విడతల వారీగా రూ 3వేలు పింఛన్ మొత్తాన్ని పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని, భారత దేశంలో పింఛన్ల పంపిణీలో ఏ రాష్ట్రాలు కూడా మన దరిదాపుల్లో లేవని చెప్పారు. అర్హులైన ప్రతిఒక్కరికి ఎవరి ప్రమేయం లేకుండా, సచివాలయాల ద్వారా పారదర్శకంగా ఏడాదికి రెండుసార్లు నూతనంగా పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. వివిధ రకాల పింఛన్లకు 3వేలనుంచి పదివేలవరకు అందిస్తూ ప్రతినెలా రాష్ట్ర వ్యాప్తంగా 66,08,225 మంది లబ్ధిదారులకు రూ 1959.38 కోట్లు పింఛన్లకు కేటాయిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. జిల్లాలో 3,19,952 మంది లబ్ధిదారులకు రూ. 95.54 కోట్లు చెల్లిస్తున్నట్లు చెప్పారు. ఒక సర్వేపల్లి నియోజకవర్గంలోనే 40,732 మంది లబ్ధిదారులకు 12.25 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. తోటపల్లి గూడూరు మండలంలో 7712 మంది లబ్ధిదారులకు రూ. 2.12 కోట్ల రూపాయలను ప్రతినెలా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో చెల్లించిన పింఛన్ల మొత్తానికంటే మూడు రెట్లు అదనంగా అందిస్తున్నామని చెప్పారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి పింఛన్ల పంపిణీ ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా, ఆత్మగౌరవం కల్పిస్తున్నట్లు మంత్రి చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ప్రజారంజక పాలన అందిస్తున్నారని, ప్రజలందరూ కూడా తమ ఆశీస్సులు అందించాలని మంత్రికోరారు. అనంతరం వికలాంగులు,వృద్ధులు,వితంతువులు,ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు, చర్మ కారులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, కిడ్నీ బాధితులకు నూతనంగా మంజూరైన పింఛన్లను3 వేలు పెరిగిన పింఛన్లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జడ్పిటిసి శేషమ్మ, డిఆర్డిఎ పిడి సాంబశివారెడ్డి, ఎంపీడీవో ప్రత్యూష,తాసిల్దార్లావణ్య, స్థానికప్రజాప్రతినిధులు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆటబొమ్మలం కాదు..ఆదిపరాశక్తులం

(మొదటి పేజీ తరువాయి)

తామేమి అనవసరమైన సాధ్యం కానీ కోరికలు కోరడం లేదని తాము చెప్పిందే అడుగుతున్నామని ఇలా మాట తప్పడం మంచి పద్ధతి కాదని ఇలా చేస్తూ అంగన్వాడీలతో వారి జీవితాలతో ఆటలాడుకుంటే సహించేది లేదని ఆటలాడుకోవడానికి మేము ఆట బొమ్మలం కాదు ఆదిపరాశక్తులమని అంగన్వాడీలమని గట్టిగా నందించారు ఈ కార్యక్రమంలో ఉలవపాడు గుడ్లూరు మరియు లింగసముద్రం మండలానికి చెందిన వందలాది సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొని సమ్మెను విజయవంతం చేస్తున్నారు.

భూమికి పరిహారం కోసం టవరెక్కిన రైతు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. దీంతో కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, పోర్టఎస్ ఐ శ్రీనివాసులు రెడ్డి లు తమ సిబ్బందితో వెళ్లి అతనికి నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు. సాయంత్రం 6 గంటల వరకు ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. దిగిరావాలంటూ అధికారులతో చర్చించి పరిహారం వచ్చేలా చేస్తామని చెప్పిన రమణ టవర్ పైన ఉండిపోయాడు. దీంతో పోలీసులు చేసేది లెక్క అక్కడే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే 1999లోనే ఏపీఐఐసీ ద్వారా ఇతర రూ.41,300 పరిహారం ఇవ్వడం జరిగిందని స్థానికులు చెబుతున్నారు.

మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తాం : మాజీ మంత్రి పొంగూరు నారాయణ

(మొదటి పేజీ తరువాయి)

అక్కడే ఉండి బాధ్యతగా పని చేశానని గుర్తు చేశారు. 24 గంటల్లోనే మొత్తం క్లియర్ చేయించడం జరిగిందన్నారు. మొన్న తుఫాన్ కి పడిపోయిన చెట్లను ఇప్పటి వైసీపీ నాయకులు క్లియర్ చేయలేదన్నారు. నెల్లూరు గడ్డపై పుట్టానని...అందుకు ఏదో ఒకటి చేయాలన్న ఉద్దేశంతోనే...గతంలో చంద్రబాబునాయుడుని అడిగి రూ. 5,225 కోట్లు నిధులు తీసుకు వచ్చి నెల్లూరు నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. మంత్రిగా ఉన్న సమయంలో బైక్ మీదసైకిల్ మీద తిరిగి పనులు చేయించాన్నారు. ఆ పని తనం ఏందో నాకు తెలుసు న్నారు. నేను మాటలు చెప్పేవాడిని కాదని...చేతలతో చేసి చూపించేవాడేనన్నారు. నేను ఎక్కడికి పోననిప్రజల్లో ఉంటాననకొందరు కావాలనే నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. 2024లో తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని... పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని వంద శాతం పూర్తి చేస్తామని ఆయన ప్రజలకి హామీ ఇచ్చారు. కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నారాయణ ఏ డివిజన్‌కి వెళ్లినాఈ సారి మీరే గెలుస్తారని మిమ్మల్నే గెలిపించుకుంటామని ప్రజలు అంటుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. నారాయణకే ఎందుకు ఓటు వేయాలో ప్రజలే ఆలోచించాలన్నారు. నెల్లూరు సిటీని అభివృద్ధి చేసింది నారాయణ ఒక్కరేనన్నారు. మా లక్ష్యం ఒక్కటేనని2024 ఎన్నికల్లో నారాయణను 50వేల మెజారిటీ గెలిపించుకోవడమే నన్నారు. నెల్లూరు నగరాన్ని చెత్తమయంగా మార్చేసిన ఘనత ఎమ్మెల్యే అనిల్ దేనని ఎద్దేవా చేశారు. గతంలో ఇదే మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తే...వారి దగ్గర కూర్చొని చొక్కాలు చించుకున్నావని గుర్తు చేశారు. ఈరోజుఓపక్క అంగన్వాడీలు మరో పక్క కార్మికులు సమ్మె చేస్తుంటే కనీసం వాళ్లని పట్టించుకున్న పాపానపోలేదన్నారు. కనీసం వాళ్లతో మాట్లాడిన దాఖలాలు కూడా లేవనిమండిపడ్డారు.ఎందుకంటేనీకు సీఎంతో మాట్లాడే దమ్ము లేదు కాబట్టేనన్నారు. ఈ సారి ఎలాగో ఓడిపోతామో తెలిసేచెన్నైలో ఇల్లు కట్టించుకున్నాడని.హ్యాపీ వెళ్లిపోతాడనిఇంక కార్యకర్తలకి కూడా దొరకదని ఎమ్మెల్యే అనిల్‌పై తనదైన శైలిలో సెటైర్లువేశారు. ఈకార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్‌రెడ్డి,51వ డివిజన్ ఇంచార్జ్ ప్రశాంత్,అధ్యక్షుడు ప్రశాంత్, ఆరవ కిషోర్,బూత్ కన్వీనర్లు దాడిభాస్కర్, ఇందిరావతి, రాజేష్, హెంద్రి, అశోక్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

కొలికపూడిపై సిఐడి పోలీసులు అక్రమ కేసు ఖండన

తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

విశాలాంధ్రకందుకూరు రూరల్ : కందుకూరు ఆంధ్ర ప్రదేశ్ పరిరక్షణ సమితి అధ్యక్షులు , సామాజికవేత్త కొలికపూడి శ్రీనివాసరావుపై ఆంధ్రప్రదేశ్ సిఐడి పోలీసులు పెట్టిన అక్రమ కేసును రద్దుచేయాలని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే డిమాండ్ చేశారు. సినీ నటుడు రాంగోపాల్ వర్మ పెట్టిన కేసులో బుధవారం గుంటూరు సిఐడి కార్యాలయంలో విచారణకు హాజరైన కొలికపూడి శ్రీనివాసరావును కందుకూరు నియోజకవర్గం టీడీపీ నాయకులు గోచిపాతల మోషే, దువ్వూరి రమేష్ చంద్ర కలిసి మీకు టీడీపీ అండగా ఉంటుందని మద్దతు తెలియజేసినట్లు మోషే మీడియాకు వెల్లడించారు. టీడీపీజాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌లపై ఉద్దేశ పూర్వకంగా, మానసికంగా కించపరచాలనే ఆలోచనతో సీఎం డైరెక్షన్ లో రాంగోపాల్ వర్మ తీసిన " వ్యూహం " సినిమాపై కొలికపూడి శ్రీనివాసరావు ఆవేదనతో హైదరాబాద్ నగరంలో టీవీ5 డిబేట్‌లో మాట్లాడితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిఐడి పోలీసులు ఎలా కేసులు పెడతారని మోషే ప్రశ్నించారు. బోరుగడ్డ అనిల్ కుమార్ మీడియా సాక్షిగా జగనన్న 1గంట పర్మిషన్ ఇస్తే చంద్రబాబు నాయుడు , లోకేష్ బాబులను ఏకే 47తో కాల్చి చంపేస్తానంటూ వ్యక్తిపై చర్య తీసుకోవాలన్నారు.

కందుకూరులో టిడిపి జెండాను ఎగురవేయడమే లక్ష్యం - ఉన్నం నళినీ దేవి

నేడు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : రాజకీయ నాయకులకు ఎల్లప్పుడూ పదవులు ముఖ్యమేనని, అయితే పదవుల కోసం ప్రాకులాడకుండా అధిష్ఠానం ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉందని, అదే సమయంలో కందుకూరు నియోజక వర్గంలో గత 20 సంవత్సరాల క్రితం ఎగిరిన తెలుగు దేశం పార్టీ జెండాను మళ్ళీ ఎగిరే విధంగా చేయడమే తన ముందు ఉన్న ప్రధాన లక్ష్యమని ఉన్నం.రామయ్య ఫౌండేషన్ చైర్మన్ ఉన్నం.నళినీ దేవి అన్నారు. గురువారం సాయంత్రం 4 గంటలకు కందుకూరు పట్టణం లోని ఆమె నివాస గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నళినీ దేవి మాట్లాడుతూ తాను భారతీయ జనతా పార్టీ తరుపున ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పరిధిలో వివిధ హోదాలలో 5 సంవత్సరాలు, కర్ణాటక రాష్ట్రంలో మరో 3 సంవత్సరాలు రాజకీయాలలో కొనసాగడం జరిగిందన్నారు. నాలుగున్నర సంవత్సరాల కాలం నుంచి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి, భద్రత, పురోగమనం వంటివి నశించి పోయి, గంజాయి, నాసిరకం మందు, మత్తు పదార్థాలకు నిలయమై పోయిందని ఆమె అన్నారు. అంతే కాకుండా 2019 నుంచి జగన్ మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన తరువాత నుంచి రాష్ట్రానికి గ్రహణం పట్టిందని, పాలకులు ప్రజా సంక్షేమాన్ని వదిలేసి వివిధ రకాల పన్నుల రూపంలో ప్రజలను జలగల్లా పట్టి పీడిస్తున్నారని నళినీ దేవి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనలు అన్నీ తన మనసును కలిచివేశాయని, ఈ నేపథ్యంలో ప్రజా సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణను దృష్టిలో ఉంచుకొని తెలుగు దేశం పార్టీలో చేరాలనే ఆలోచనతో తన మనసులోని మాటను టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు, యువనేత, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ బాబు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెం నాయుడు లకు గతంలోనే తెలియజేయడం జరిగిందని నళినీ దేవి చెప్పారు. టిడిపి అధిష్ఠానం సూచనల మేరకు శుక్రవారం కనిగిరి పట్టణంలో జరుగనున్న చంద్ర బాబు నాయుడు బహిరంగ సభలో తాను టీడీపీలోచేరుతున్నట్లు ఆమె ప్రకటించారు. టీడీపీలో తాము ఆశించిన స్థాయిలో తనకు పదవులు దక్కుతాయని, అదే సమయంలో మంచి గుర్తింపు, గౌరవం కూడా తప్పకుండా దక్కుతుందని, అదే సమయంలో పార్టీ ఆదేశాల ప్రకారమే నడుచుకోవడం జరుగుతుందని ఉన్నం. రామయ్య ఫౌండేషన్ చైర్మన్ ఉన్నం నళినీ దేవి విలేకరులకు తెలిపారు.

కోటారెడ్డి నర్సింగ్ స్కూలును తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రియంవద

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : పట్టణంలోని కాళిదాసు వారి వీధిలో ఉన్న కోటారెడ్డి నర్సింగ్ స్కూల్ యాజమాన్యం పరీక్షకు హాల్ టికెట్ ఇవ్వలేదని ఆ స్కూల్లో నర్సింగ్ కోర్స్ తీసుకుంటున్న విద్యా ర్థులు ఆ నర్సింగ్ స్కూల్ యాజమాన్యంపై పట్టణ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు చేసిన విషయం విధితమే. ఈ మేరకు ఆ స్కూల్లో జరుగుతున్న బాగోతం బుధవారం అన్ని వార్తాపత్రికలలో రావడంతో గురువారం కందుకూరు డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రియంవద ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆ నర్సింగ్ స్కూల్లో ఉన్న ప్రతి విద్యార్థిని ప్రత్యేకంగా అడిగి అక్కడ జరుగుతున్న విషయాలను తెలుసుకున్నారు. ఆ విచారణలో ఆ నర్సింగ్ స్కూల్లో విద్యా దీవెనతో పాటు అధిక ఫీజులు తీసుకుంటున్నారన్నారు. కనీస వసతులు కూడా సక్రమంగా ఉండవని, ప్రతి ఒక్కరి వద్ద అధిక సొమ్ము వసూలు చేస్తున్నారన్నారు. మాకు సంబంధించిన బ్యాంకు అకౌంట్ పాస్ పుస్తకాలు సైతం వారి దగ్గరే ఉన్నాయని విద్యార్థులు వాపోయారు. అక్కడ జరుగుతున్న విషయాలను ఎవరికైనా చెబితే వారిని టార్గెట్ చేస్తూ కోర్సుపరంగా ఇబ్బందులు పెడతారని, ప్రస్తుతం మేము మీకు మా బాధ చెప్పుకున్నామని మమ్మల్ని కూడా టార్గెట్ చేస్తారని భయాందోళనలతో ఆవేదనను బయటపెట్టారు. మా తల్లిదండ్రులు వచ్చినప్పుడు వారికి కనీసం మర్యాద కూడా ఇవ్వకుండా హాస్టల్ వార్డెన్ మా తల్లిదండ్రులను తక్కువ చేసి మాట్లాడతారని ఇక్కడ విషయాలు మా తల్లిదండ్రులతో చెప్పుకుంటామేమో అని భయంతో ఆ వార్డు మా తల్లిదండ్రులను లోపల కూడా రానీయకుండా గేటుకు తాళం వేసి గేటు బయట నుండి మాట్లాడి పంపిస్తారని వారు తెలిపారు. వారి ఆవేదన విన్న డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రియంవద ఇక్కడ చేసిన విచారణ సంబంధించిన సమాచారాన్ని డీఎంహెచ్ఓ దృష్టికి తీసుకుని వెళ్లి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. నర్సింగ్ స్కూలు యాజమాన్యంతో ఫోన్ ద్వారా సంప్రదించి వారితో నర్సింగ్ స్కూలు సంబంధించిన రికార్డులను త్వరితగతిన తన కార్యాలయానికి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణారెడ్డి కి అపూర్వ స్వాగతం పలికిన ముస్లింలు

విశాలాంధ్ర - కావలి రూరల్ మండలం సర్వాయపాలెంలో బుధవారం రాత్రి నిర్వహించిన గంధ మహోత్సవంలో కావలి తెలుగుదేశం నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ముస్లిం పెద్దల ఆహ్వానం మేరకు గ్రామానికి విచ్చేసిన ఆయనకు టిడిపి నాయకులు, ముస్లిం యువకులు, గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. పూలు జల్లుతూ, బాణాసంచా కాలుస్తూ క్రిష్ణారెడ్డి కి స్వాగతం పలికారు. గ్రామ యువకులు క్రిష్ణారెడ్డి ని తమ బుజాలపైకి ఎత్తుకొని తమ కార్యక్రమానికి విచ్చేయడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మత పెద్దలు క్రిష్ణారెడ్డి కి ఆశీర్వచనాలు అందజేశారు.

ఎన్డీఏను ఆంధ్ర ప్రజలు కూడా దీవించి గెలిపించండి: బీజేపీ జిల్లా నేత బోలా శీను

విశాలాంధ్ర -మనుబోలు: భారతదేశంలో గెలిపిస్తున్న ఎన్డీఏను ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూడా గెలిపించాలని జిల్లా బిజెపి నేత బోల శ్రీను పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ అంతర్జాతీయంగా నిత్యం పక్కలో బల్లెం లాగా ఉన్న చైనా,పాకిస్తాన్ దేశాలకు చుక్కలు చూపిస్తూ ప్రతి రంగంలో ముందడుగు వేస్తుందన్నారు.ఇంకా దేశ అభివృద్ధి జరగాలంటే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న వనరులన్నిటిని ఉపయోగించుకుని దేశ అభివృద్ధిలో మన పాత్ర కూడా ఉండాలంటే రాష్ట్రంలో సరైన నాయకత్వం సరైన కూటమిని ప్రజలు ఎన్నుకోవాలి.అది బిజెపి నాయకత్వం వహిస్తున్న ఎన్డీఏ తోనే సాధ్యంఅన్నారు.రాబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నాయకత్వం వహిస్తున్న ఎన్డీఏని బలపరిచి ప్రస్తుత పార్లమెంటు సీట్లు 332 నుండి 400 సీట్లలో ఎన్డీఏని గెలిపించాలని అన్నారు.

విశిష్ట వ్యక్తిత్వం కలిగిన వాడు ముప్పవరపు కిషోర్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్:కవి రచయిత న్యాయవాది ముప్పవరపు కిషోర్ తను ఎంచుకున్న మార్గంలో ముందుకు వెళ్ళాలని ఆయన గమ్యంలో విజయం సాధించాలని అందరినీ ఆకట్టుకునే తన వ్యక్తిత్వాన్ని భావాలను నిలుపుకోవాలి అని తన ఆత్మీయ మిత్రులు ఆకాంక్ష వ్యక్తం చేశారు. జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ, ధమ్మ చక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కిషోర్ పుట్టినరోజు సందర్భంగా పాల్గొన్న మిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు కేక్ కటింగ్ చేసి అభినందనలు తెలిపారు ఈకార్యక్రమంలో ఈకార్యక్రమంలో ప్రముఖ బుద్ధిష్ట్ ఉపాసక గాంధ్ర హరిప్రసాద్ భోది, స్కందపురి బిల్డింగ్ యూనియన్ ప్రెసిడెంట్ తొండల ఆదాము, యువజన ప్రారిశ్రామిక వేత్త గంధం సన్నీ, సచివాలయం కన్వీనర్లు తలపనేని గోపి పెయ్యల వెంకట రమణయ్య పిల్లిపోగు పరిశుద్ధరావు వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు యద్దు మాధవ రెడ్డి ముప్పవరపు రమేష్ సూరపోగు రాజశేఖర్ మిత్రులు మాఛాబత్తుని అనీల్ కుమార్, మాధవరావు, ముత్తకాని లక్ష్మి నారాయణ, వెంకట్రావు, సలీం తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల మధ్య పుట్టినరోజు జరుపుకున్న ఇంటూరి వారసులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు చిన్న కుమారుడు సందీప్.తన పుట్టినరోజు వేడుకలను దివ్యాంగ విద్యార్థుల మధ్య గురువారం జరుపుకున్నారు.పట్టణంలోని కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాలలో, విద్యార్థులతో కలిసి సందీప్ కేకు కట్ చేసి, విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటు చేసి వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఇంటూరి కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఈఓ గంగాభవాని ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-రాపూరు:మండలం లోని పలు పాఠశాలలను గురువారం డీఈఓ గంగాభవాని ఆకస్మిక తనిఖీలు చేసారు. రాపూరు మండలంలోని గోనుపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులతో చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. వారిని సాంప్రదాయ పరంగా ఘనంగా ఉపాధ్యాయులతో కలిసి సన్మానించారు. ప్రధానో పాధ్యాయులు ఆచార్యనాగేంద్ర కుమార్ తెలియజెసారు. పెనుబర్తిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను తెగచర్లలోని ఎంపి యుపిఎస్ పాఠశాలను కూడా తనిఖీ చేశారు. వీరితో పాటు మండల విద్యాశాఖ అధికారులు గుండ వోలు శ్రీనివాసులు, జిలానిబాషా, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

అవ్వ తాతల మొహంలో చిరునవ్వు నింపిన సీఎం జగన్

కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ఎంపీడీవో అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా చాగల్లు పంచాయతీ సర్పంచ్ లేళ్లపల్లి లతా చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవ్వ తాతల ముఖంలో చిరునవ్వుని చూసే విధంగా చెప్పిన మాటకు కట్టుబడి 2000 నుంచ సంవత్సరానికి ?250 లెక్కన పెంచుకుంటూ ఈ నెల నుంచి 3 వేల రూపాయలు అందించే విధంగా కృషిచేసి ప్రతి ఇంటికి పెద్ద కొడుకు గా నిలబడ్డాడని ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో చేస్తూ ప్రజల హృదయాల్లో నిలిచిపోవడం ఒక్క జగన్మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యమని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు సచివాలయ సిబ్బంది నూతన పెన్షన్ అందుకునేటువంటి లబ్ధిదారులు పాల్గొన్నారు.

చెన్నారాయునిపాలెంలో పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం చెన్నారాయుని పాలెం లో గురువారం కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్ బాబు తో కలిసి నిర్వహించాడు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇచ్చిన హామీ మేరకు విడతల వారీగా ఏటా 250 రూపాయలు వంతున పెన్షన్ పెంచి నేడు మూడు వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు పెన్షన్ల పంపిణీ ఈనెల 8వ తేదీ వరకు జరుగుతుందన్నారు. వైయస్సార్ శాశ్వత భూహక్కు భూరక్ష పథకం లోని లబ్ధిదారులకు హక్కు పత్రాలను ఆయన పంపిణీ చేశాడు. అనంతరం ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులకు సమదుస్తులు పంపిణీచేయడంతో పాటు స్థానిక పాఠశాలలోని విద్యార్థులతోకలిసి సహపంక్తి భోజనంచేశాడు. ఈ కార్యక్రమం లో మండలస్థాయిఅధికారులతోపాటు గ్రామసర్పంచ్ గిరిబాబు ఎంపీపీ సుజాత జడ్పిటిసి కీర్తన మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు యువత అధ్యక్షుడు మేకలశ్రీనివాసులు సీనియర్ నాయకులు పెంచలయ్య రమణయ్య పవన్ రెడ్డి మత్స్యకార సంఘంనాయకుడు శీను పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు రా....కదలిరా : ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : శుక్రవారం ప్రకాశం జిల్లా కనిగిరిలో జరగబోయే నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ నేతలు పిలుపునిచ్చారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు , ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గంగా వ్యవహరి స్తున్న జగన్మోహన్ రెడ్డి పాలనను అంతం చేయడానికి, పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రా.. కదలిరా పేరుతో బహిరంగ సభలు నిర్వహిస్తున్నారని తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కనిగిరిలో బహిరంగ సభ జరుగుతుందని చెప్పారు. కందుకూరు నియోజకవర్గం నుంచి పదివేల మందికి పైగా బహిరంగ సభకు తరలి వెళ్లేందుకు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలన్న గట్టి అభిప్రాయం ప్రజల్లో ఉందని, విద్యావంతులు, తటస్తులు రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నట్లు అర్థమవుతోందన్నారు. బహిరంగ సభ భారీ సక్సెస్ అవుతుందన్నారు. విజయరామిరెడ్డి మాట్లాడుతూ ఈసారి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. చంద్రబాబు నాయుడుపై రాష్ట్ర ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని, మరో మూడు నెలల్లో ప్రజల ఆశలు ఫలించబోతున్నాయని తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బహిరంగ సభలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వేముల గోపాలరావు, నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీ నరసింహం, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, విశ్వనాధపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ ఘట్టమనేని లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

6న ఎమ్మెల్యే మహేందర్ రెడ్డి పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం : వలేటి వారిపాలెం మండలంలో మానుగుంట మహీధర్ రెడ్డి కందుకూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వారి ద్వారా ఈనెల ఆరో తేదీఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగునుంది. కనుక ఎంపీపీ, జడ్పిటిసి ,ఎంపీటీసీలు, సర్పంచులు కో ఆప్షన్ నెంబరు , మండల స్థాయి అధికారులుపంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు వాలంటీర్లు, పింఛనుదారులు, ప్రజలందరూ పాల్గొనాలని ఎంపీడీవో షేక్ రఫీక్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

వైయస్సార్ పెన్షన్ పథకం రూ.3 వేలు పంపిణీ

విశాలాంధ్ర-రాపూరు : గోనపల్లి గ్రామ పంచాయతీలో వైయస్సార్ పెన్షన్ పథకం కింద రూ.3000 పింఛన్ ను పంపిణీ చేశారు. మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నెల్లూరు రవీంద్ర రెడ్డి, నెల్లూరు శివకుమార్ రెడ్డి,(మాజీ సర్పంచ్), సర్పంచ్ గోతాటి నారాయణమ్మ, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ,గ్రామస్తులు, వైసీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అబ్రహం లింకన్

విశాలాంధ్ర-లింగసముద్రం : మండల పరిధిలోని ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తున్న ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్రహం లింకన్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎరువుల దుకాణాల్లోని స్టాకును స్టాకు రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. అనంతరం యజమానులకు పలు సూచన చేశారు గురించి రైతులకు అర్థమయ్యేలా దుకాణాల ముందు ధరల పట్టిక స్టాక్ నిలువ తెలిపే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు ప్రభుత్వం నిర్ణయించినందుకు మాత్రమే ఎరువులు రసాయనక పురుగుమందులు విక్రయించాలన్నారు. అధికారులకు విక్రయిస్తే చర్యలు కచ్చితంగా ఉంటాయని హెచ్చరించారు

7న జలదంకిలో రాష్ట్రస్థాయి యోగ పోటీలు

విశాలాంధ్ర-జలదంకి :ఈనెల 7న జలదంకిలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద రెండవ రాష్ట్ర స్థాయి యోగ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు రాయల్ కాగ భుజేందర్ పంచకర్మ, యోగ ఫౌండేషన్ వారు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోటీలు జరుగుతాయన్నారు. ఈ యోగ పోటీలలో పాల్గొనేవారు 9962591080, 9291352959 ఫోన్నంబర్లలో సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

గుండెపోటుతో వ్యవసాయ కూలీ చింతల పెంచలయ్య మృతి

విశాలాంధ్ర-మనుబోలు : స్థానిక అంబేద్కర్ నగర్లో చింతల పెంచలయ్య(45) అనే వ్యవసాయ కూలీ గుండెపోటుతో గురువారం మధ్యాహ్నం అకస్మాత్తుగా మృతి చెందాడు.టెలికం ఉద్యోగి చింతల రామకృష్ణయ్య సార్ సోదరుడు పెంచలయ్య. ఈ సమాచారం అందుకున్న రామకృష్ణ సార్, హుటా హుటిన మనుబోలు చేరుకుని తన సోదరుడు అకాల మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆలాగే అంబేద్కర్ నగర్లో చుట్టుపక్కల వారు పెంచలయ్య మృతి పట్ల దిగ్భ్రాంతి చెందారు.చిన్న వయసులో పెంచలయ్య మృతిచెందడంతో అంబేద్కర్ నగర్లో విషాద చాయలు చోటు చేసుకున్నాయి.

ఆదర్శనీయురాలు సావిత్రి భాయి పూలే

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని గోనుపల్లి ప్రాథమి కోన్నత పాఠశాలలో సావిత్రి భాయి పూలే వేడుకలను ప్రధా నోపాధ్యాయులు ఆచార్య నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు గా స్థానికులు మండల వైఎస్ఆ ర్సిపి ప్రముఖులు మండల వ్య వసాయ సలహా మండలి చెర్మన్, ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన దెవస్థాన మాజీ పాలకవర్గ చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి వీరితో పాటు స్థానిక మాజీ సర్పంచ్ నెల్లూరు శివకుమార్ రెడ్డి పాల్గోన్న కార్యక్రమంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయినిలను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి భాయి పూలే 193వ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు:యునైటెడ్ ఫోరమ్ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయిపూలే 193 వ జన్మదిన సందర్భంగా స్థానిక లక్ష్మీ పురంలోని ప్రాథమిక పాఠ శాలలో ఫోరమ్ జిల్లా అధ్యక్షు రాలు వి అరుణమ్మ, సయ్యద్ అరీఫా ఘనంగా నిర్వ హించారు. పిల్లలకుసావిత్రీబాయిగురించితెలియజేసి,పుస్తకాలు పంచిపెట్టారు,ఈ వేడుకలలో నాయకులు కుంచం. వేమయ్య పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

భూమి హక్కుల యాజమాన్యచట్టాన్ని రద్దుచేయాలి

ఇంటూరి నాగేశ్వరరావును కలిసిన న్యాయవాదులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరులోని పలువురు న్యాయవాదులు, ఈరోజు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు గారిని కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూమి హక్కుల యాజమాన్య చట్టం వల్ల ప్రజలకు అనేక ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని, ఆ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ తో... నాగేశ్వరరావును కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆస్తులపై పూర్తి అధికారం ప్రభుత్వానికి ఉండేలా కొత్తగా చట్టం తెచ్చారని, ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. దీనివల్ల రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయి, ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్తులకు సంబంధించిన వివాదాలను స్థానిక కోర్టులు, రెవిన్యూ కోర్టుల ద్వారా ఇప్పటిదాకాపరిష్కరించుకుంటున్నారని చెప్పారు. అయితే ఇప్పుడు ఆస్తులు, భద్రత విషయాన్ని న్యాయస్థానాల పరిధి నుంచి తొలగించి, రాష్ట్ర ప్రభుత్వానికి కట్టబెట్టేలా చట్టం తెచ్చారని విమర్శించారు. రాజకీయంగా, ఆర్థికంగా పలుకుబడి ఉన్న వారి చేతిలో , అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా మోసపోయే ప్రమాదం ఉందని, చివరకు తమ ఆస్తులు కూడా కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి హక్కుల యాజమాన్య చట్టం అంశంపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, చట్టాన్ని రద్దు చేసేలా తమకు మద్దతు ఇవ్వాలని న్యాయవాదులు ఇంటూరి నాగేశ్వరరావును కోరారు. నాగేశ్వరరావు బదులిస్తూ, చట్టం విషయాన్ని తమ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్రం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.మల్లికార్జునరావు, సెక్రెటరీ ఎస్.పవన్ కుమార్, న్యాయవాదులు బెజవాడ కృష్ణయ్య, వలేటి శ్రీధర్ నాయుడు, చిడిపోతు హరికృష్ణ, బి.వి మురళీకృష్ణ, కే.మల్లికార్జునరావు, బి.వెంకటేశ్వర్లు, పి.సంపత్ కుమార్, పి.రాఘవేంద్రరావు, ఎస్.కె షంషుద్దీన్ తదితరులు నాగేశ్వరరావును కలిశారు.

దేశంలో 3000 పెన్షన్ ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దే

కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి, ప్రసన్నకుమార్ రెడ్డి

విశాలాంధ్ర-విడవలూరు : భారతదేశంలో వృద్ధులకు 3000 పెన్షన్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దే నని కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి, ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు గురువారం విడవలూరు జడ్పీ హైస్కూల్లో ఆయన వృద్ధులకు రైతులకు పిల్లలకు పెన్షన్లు పట్టాలు టాబుల్లో ఆయన చేతులు మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు విడతల వారీగా పెన్షన్లు 3000 రూపాయలకు పెంచిన ఘనత సీఎం జగన్మోహన్ దేనని అలాగే ఎల్ పి ఎస్ క్రింద పట్టాలు రైతులకు రీ సర్వే చేసి పొలాలకు హద్దులు చూపించిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజల కొరకు 33 సంక్షేమ పథకాలు చేపట్టిన వారి బ్యాంకు ఖాతాలలో నేరుగా డబ్బులు వేసిన ఘనత కూడా ఆయన దీనన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు పెన్షన్ కావాలంటే అధికారులను అడిగి తెలుసుకునే వారం అన్నారు ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. రాబోయే మూడు నెలల్లో పగటి వేషగాళ్ళు. మీ ముందుకు వస్తారన్నారు వారి మాటలు నమ్మొద్దని కష్టకాలంలో ఎవరు. ముందుకు వచ్చి కనబడలేదని. ఎల్లవేళలా మీ ముందు ఉండిన వైయస్సార్సీపి నాయకులను ఆశీర్వదించాలని నాగరాజకుమారి, ఎంపీడీవో శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్ భాను ప్రకాష్ , వ్యవసాయ శాఖ అధికారి వెంకట కృష్ణయ్య, ఎస్సై ఆంజనేయులు, కోవూరు మాజీ ఏఎంసి చైర్మన్ పుండ్ల అచ్యుత్ రెడ్డి, మండల వైయస్సార్సీపీ కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి ,గౌరవ అధ్యక్షులు నవీన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు తిక్కవరపు జనార్దన్ రెడ్డి, ఈనేటి ప్రసాద్, నాయకులు ,పాశం శ్రీహరి రెడ్డి ,చెంచురత్నం, మురళి రెడ్డి , కాగుల్లు మస్తాన్ , రావిళ్ళ మల్లి కార్జున ,పెద్ద సంఖ్యలో ప్రజలు, వృద్ధులు, పిల్లలు పాల్గొన్నారు.

ఔషధ మొక్కలు పంపిణీచేసిన పడ్స్ సంస్థ

విశాలాంధ్ర -మర్రిపాడు :మర్రిపాడు మండలం డీసీపల్లిలో పడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ మెడిసిన్ ప్లాంట్స్ బోర్డు సహకారంతో పెంచిన ఔషధ మొక్కలను గ్రామ సర్పంచ్ సుప్రజ, ఫడ్స్ డైరెక్టర్ పి.వీ.రమణయ్య పంపిణీ చేశారు. ఫడ్స్ డైరెక్టర్ రమణయ్య మాట్లాడుతూ మండలం లోని 24 పంచాయతీలలో 21 పంచాయతీలలో మొక్కలు పంపిణీ పూర్తి చేశామన్నారు. శుక్రవారం కూడాపంపిణీ చేస్తామని తెలిపారు. మొక్కలు పంపి ణీకి సహకరించిన సర్పంచ్,సెక్రటరీలకు ధన్యవాదాలు తెలిపారు.

కోటంరెడ్డి సతీమణి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి సుజితమ్మ, కుమార్తెలు లక్ష్మీ హైం దవి, సాయి వైష్ణవి గురువారం రూరల్ నియోజకవర్గం పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని ఒకటో డివి జన్ పరిధిలో మూడో మైలు, నాలుగో మైలు, అశోక్ నగర్ ప్రాం తాల్లో వారు పర్యటించి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని గెలిపించాలని, తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి చంద్రబాబు నాయుడు ని మళ్లీ సీఎం చేయాలని కోరారు. వారి ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది.

కోడూరు గ్రామపంచాయతీలో 100 కోట్లతో అభివృద్ధి : మంత్రి కాకాణి

15

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కోడూరు గ్రామపంచాయతీలో తమ ప్రభుత్వ హయాంలో సుమారు రూ. 100 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఖర్చు చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికాకాణిగోవర్ధన్‌రెడ్డివెల్లడించారు. గురువారంతోటపల్లిగూడూరుమండలంకోడూరు గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను, సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. రూ 50 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఒక్క కోడూరు గ్రామపంచాయతీలో తమ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 40 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా60.78 కోట్ల నగదును ప్రజల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని మాట తప్పకుండా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. అమ్మ ఒడి, చేయూత, వాహన మిత్ర, పించన్లు, విద్యా దీవెన, వసతి దీవెన, ఈబీసీ నేస్తం, నేతన్న నేస్తం, రైతు భరోసా, మత్స్యకార భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలతో పేదల జీవన

ప్రమాణాలను మెరుగుపడేలా పరిపాలనలో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి, అన్ని వర్గాల సంక్షేమానికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలందరూ ఆశీస్సులు అందించాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జడ్పిటిసి శేషమ్మ, ఎంపీడీవో ప్రత్యూష,తాసిల్దార్ లావణ్య, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జగదేవిపేటపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టేట్ హెల్త్ డైరెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జగదేవి పేట పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు విచ్చేసిన స్టేట్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతిని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి కిషోర్ కుమార్ హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్ రావు, హెచ్ ఈ ఓ శ్రీనివాసరావు, హెల్త్ సూపర్వైజర్ రమా వైద్య సిబ్బంది ఆశ వాలంటీర్లు ఘనంగా సన్మానించారు. నెల్లూరు జిల్లాకు చెందిన డాక్టర్ పద్మావతి గారు, మంచి అడ్మినిస్ట్రేటర్ గా, జిల్లా రాష్ట్ర స్థాయిలో పలు పదవులు అలంకరించి ఆ పదవులకు వన్నెతేవడం జరిగిందన్నారు. మంచి నిజాయితీ గలిగిన అధికారిగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు కలిగి ఉండటం వల్లనే ఈరోజు రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ పదవి వచ్చిందన్నారు. స్టేట్ హెల్త్ డైరెక్టర్ స్థాయి పదవిలో ఉన్న పై స్థాయి అధికారులు నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు అందర్నీ మంచిగా పలకరించే వ్యక్తిత్వం కలిగిన గొప్ప వ్యక్తి అని (హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్) హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు కొనియాడారు.

విజిలెన్స్ అధికారుల విచారణ

విశాలాంధ్ర-ఉదయగిరి : జగనన్న కాలనీలు హౌసింగ్ శాఖలో జరుగుతున్న అవినీతి ఆరోపణలపై గురువారం రాష్ట్ర విజిలెన్స్ అధికారులు విచారణ జరిపారు. ఈ సందర్భంగా హౌసింగ్ శాఖ ఈ ఈ భాస్కర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వార్తాపత్రికలో వచ్చిన కథ నాల మేరకు గంగిరెడ్డిపల్లిలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీలను పరిశీలించామన్నారు. రెండు జిల్లాల క్వాలిటీ కంట్రోల్ అధికారులతో జగనన్న కాలనీ నాసిరక నిర్మాణాలపై క్వాలిటీ కంట్రోల్ పరికరములతో పరీక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ డి ఈ చంద్రశేఖర రావు జిల్లా హౌసింగ్ ఈ ఈ దయాకర్ ఉదయగిరి హౌసింగ్ డిఇ రామకృష్ణ క్వాలిటీ కంట్రోల్ చైతన్య పాల్గొన్నారు.

తుమ్మల కుటుంబాన్ని పరామర్శించిన కాకర్ల

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని మాసాపేట గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తుమ్మల రమణయ్య గత కొద్దికాలం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు మృతుడి స్వగృహంలో గురువారం పెద్దకర్మ జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ తుమ్మల రమణయ్య కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు అనంతరం రమణయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. అదే గ్రామం చెందిన రాగి కేశవులు ప్రమాద వస్సాత్తు కాలు విరిగిపోవడంత తో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న కాకర్ల సురేష్ శతకాత్రి ఇంటికి స్వయంగా వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో వెంకట్ మన్యం వెంగయ్య నాయుడు ఆకల చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు సుమన్ హరీష్ జల్సా యాదవ్ రఘు రాములు పాల్గొన్నారు

ఎంపిపి కార్యాలయంలో చెన్ను చిత్రపటం తొలగింపు

ఎంపిపి ఆగ్రహం కలెక్టర్‌కు ఫిర్యాదు

తొలగించిన స్థానంలోనే తిరిగి అవిష్కరించిన ఎంపిపి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని మండల కార్యాలయంలోని ఎంపిపి ఛాంబర్‌లో ఎంపిపి కుమ్మరిగుంట ప్రసన్న రాజకీయ గురువుగా దైవంగా భావించే దివంగత నేత మండల వైఎస్ఆర్సిపి ప్రముఖులు ఎంపిపిచెన్ను బాలకృష్ణా రెడ్డి చిత్రపటాన్ని బుధవారం తొలగించారు. ఈ విషయం తెలుసు కొన్న ఎంపిపి కుమ్మరి గుంట ప్రసన్న ఆవేదనకు లోనయ్యారు. అనుమతి లేకుండా నా చాంబర్‌లో ప్రవేశించి నాఆరాధ్య దైవంగా భావించే దివంగత నేత వైఎస్‌ఆర్ సిపి ముఖ్యనేత ఎంపిపి కీర్తిశేషులు చెన్ను బాలకృష్ణారెడ్డి చిత్రపటాన్ని ఎలా తొలగిస్తారని ఆవేదనతో ఎంపిడిఓ అప్పాజీ పై అగ్రహించారు. చిత్ర పటాన్ని తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని, జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. ఆ చిత్రపటాన్ని అదే స్థానంలో వుంచి పూలమాల వేసి నమస్కరించు కొన్నారు. ఈ విషయమై ఎంపిడిఓను చిత్రపటాన్ని తొలగించడంపై వివరణ కోరగా కొందరు నాయకులు ఎంపిపి కార్యాలయంలో ఇతరులు ఫోటోలు వుంచు కూడదని తెలపడంతో తొలగించామన్నారు. ఈ విషయం పై జిల్లా పరిషత్ ఉన్నత అధికారులకు తెలియ జెసామని ఉన్నతాధికారులు ఆదేశం ప్రకారం తదుపరి చర్యలు తీసుకొంటామని ఎంపిడిఓ అప్పాజీ తెలియజేసారు.

ఢిల్లీ పార్లమెంట్‌లో ప్రసంగించ నున్న సయ్యద్ అరీఫా

విశాలాంధ్ర- రాపూరు : ఆంధ్ర రాష్ట్రం నుండి ఢిల్లీ పార్లమెంట్‌లో ప్రసంగించేందుకు రాష్ట్రం తరుపున రాపూరు స్థానికులు రాపూరు మేజర్ పంచాయతి సచివాలయం కన్వీనర్,ఎస్ సి,ఎస్టీ, బిసి, మైనారటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు,రాపూరు మేజర్ పంచాయతీ 7 వార్డు సభ్యులు సయ్యద్ ఆరీఫా గురువారం ఢిల్లీ బయలుదేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ మహిళా కమిషనర్ పిలుపు మేరకు పార్లమెంటులో ప్రసంగించేందుకు రాష్ట్ర నుండి నాకు అరుదైన గౌరవం లభించింది. ఈ నెల 5 వతేదిన శుక్రవారం జరిగే పార్లమెంట్ సమావేశాలలో ప్రసంగిం చేందుకు 4వతెది గురువారం డిల్లీ లో పంచాయతీ సె పార్ల మెంట్ తక్ ప్రోగ్రామ్‌లో పాల్గొంటున్నాని అరీఫా తెలియ జేసారు.

ఎమ్మెల్యేకు పెయింట్ వర్కర్స్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఏఐటీయూసీ అనుబంధ స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ కందుకూరు శాసనసభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెయింట్ వర్కర్స్ యూనియన్ సంబంధించిన పలు సమస్యలను ఆయనతో చర్చించి పరిష్కారం చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అంతా మంచి జరగాలని, సమస్యలు ఏమి ఉన్నా పరిష్కారం చేస్తామని తెలిపారు.ఎస్సై హనీఫ్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోయూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జమ్మల మడుగు రవి, కంకణాల చిన్న బ్రహ్మయ్య, కోశాధికారి నాగరాజు, యూనియన్ నాయకులు బిట్రా శీను, రోజా బాబు, మాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులు పోలీస్ స్టేషన్‌కు తరలింపు

పోలీస్ స్టేషన్ ముందు బైటాయించిన యూనియన్ నేతలు

విశాలాంధ్ర - కావలి : సమ్మెలో పారిశుధ్య కార్మికులు ఉండగా ప్రైవేట్ వ్యక్తులను పనులలోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ గురువారం వారిని కార్మికులు అడ్డుకున్నారు. పోలీసులు జోక్యం చేసుకొని కార్మికులను స్టేషన్ కు తరలించి, గంట తరువాత విడిచి పెట్టారు. పోలీస్ స్టేషన్ ముందు బైటాయించిన ఏఐటియూసి, సీఐటీయూ యూనియన్ నాయకులు మల్లి అంకయ్య, యెండ్లూరి ఆదినారాయణ, గుంజి కిషోర్, తురక శీనయ్య, బిడదల మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను నాలుగున్నర సంవత్సరాలగా పరిష్కరించకుండా కాలయాపన చేసినందున సమ్మె చేపట్టవలసి వచ్చిందని, రాష్ట్రవ్యాప్త సమ్మె జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కార్మికుల డిమాండ్లు పరిష్కరించకపోగా అధికారులు పోటీ

కార్మికులను దింపి పనులు చేయిస్తుండడం చాలా దుర్మార్గమన్నారు. పోటీ కార్మికులను అడ్డుకున్న కార్మికులను పోలీసులు అక్రమంగా పోలీస్ స్టేషన్ లకు తరలించడం పోలీసు పరిపాలనగా ఉందన్నారు.న్యాయం అడిగితే, సమస్యల పరిష్కారం కొరకు పోరాడితే అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణిచివేయాలని చూడడం చాలా దుర్మార్గమైన విషయమని, ప్రభుత్వం ఇప్పటికైనా కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పరిష్కరించే అంత వరకు సమ్మె కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎండ్లూరి రవి, ప్రభావతి, పద్మ, లక్ష్మమ్మ, గుండెమడుగుల కొండయ్య, ప్రసాద్, శుభాని, అంకయ్య, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.